కోల్‌కతా దుర్గా పూజలో పెను విషాదం..
తొక్కిసలాటలో 19 మంది భక్తుల మృతి

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం

నిలువుటద్దం

విలేకరులు కావలెను...

సంచలన దినపత్రిక నిలువుటద్దం కు - తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9059548848

హైదరాబాద్. ఎడిటర్:- వై. రమ నాగరాజు సంపుటి:-32 సంచిక:-234 సోమవారం 19-10-2026

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర

- చంద్రబాబు ప్లాన్‌కు రేవంత్ సహకారం: హరీశ్‌రావు
- తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ
- దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ
- గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- గోదావరి-కావేరి అనుసంధాన ప్రతిపాదనపై హరీశ్‌రావు అభ్యంతరం
- తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శ

2 లో..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు.

ఎల్ నినో ఎఫెక్ట్: కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి

2లో

- ఎల్ నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆందోళన
- విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో 20,000 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- గతంలో చలిగా ఉండే అక్టోబర్‌లోనూ ఇప్పుడు ఎండల తీవ్రత
- వాతావరణ మార్పుల వల్లే ఈ పరిస్థితి నెలకొందన్న భట్టి

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు.

గురువు కోమటిరెడ్డి కోసం తలైనా ఇస్తా

- కానీ నీళ్ల కోసం యుద్ధమే: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- ఏదుల నుంచి డిండికి నీటిని తరలించడాన్ని అంగీకరించేది లేదన్న అనిరుధ్ రెడ్డి
- పాలమూరు నీళ్ల కోసం గురువునైనా ఎదిరిస్తానని వ్యాఖ్య
- తనకు పాలమూరు ప్రయోజనాలే ముఖ్యమన్న అనిరుధ్

2 లో..

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తాం

- రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తామని మంత్రి పొన్నం హామీ
- అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తామని వెల్లడి
- సీసీఎస్ బకాయిల పరిష్కారానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి

తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక భరోసా ఇచ్చారు. వారి పెండింగ్ బకాయిలను- మిగతా 2 లో

పలు జిల్లాలకు

ఎల్లో అలర్ట్ జారీ

- తెలంగాణకు రేపటి నుంచి వర్ష సూచన..
- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక
- ఉత్తర తమిళనాడు తీరంపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- హైదరాబాద్ సహా అనేక జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ

2 లో..

యూపీలో యోగి హవా సర్వేలో స్పష్టమైన

ఆధిక్యం విపక్షాలకు షాక్

2లో

- యూపీ తదుపరి సీఎంగా యోగి ఆదిత్యనాథ్‌కే ప్రజల మొగ్గు
- యోగికి 66.2 శాతం, అఖిలేష్ యాదవ్‌కు 24.4 శాతం మద్దతని సర్వేలో వెల్లడి
- యోగి ప్రభుత్వ పనితీరుపై 77 శాతం మందికి పైగా సంతృప్తి
- శాంతిభద్రతలే కీలక ఎన్నికల అంశమని తెలిపిన ఓటర్లు
- ఎన్డీఏకు 66.6 శాతం, ఎస్పీ-కాంగ్రెస్ కూటమికి 26.4 శాతం ఓట్లని అంచనా

ఘోర బస్సు ప్రమాదం

లోయలో పడిన వాహనం, 8 మంది మృతి!

- రాజస్థాన్‌లో బస్సు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి
- మృతుల్లో ఐదుగురు మహిళలు, మరో 17 మందికి గాయాలు
- భోపాల్ నుంచి ఖాటూ శ్యామ్‌కు వెళ్తుండగా ప్రమాదం
- డ్రైవర్ నిద్ర మత్తుతో బస్సు అదుపు తప్పినట్లు ప్రాథమిక సమాచారం
- క్షతగాత్రులకు కోటాలోని రెండు ఆసుపత్రుల్లో చికిత్స- మిగతా 2 లో

బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత: 20 మంది పోలీసుల కిడ్నాప్

- బలూచిస్థాన్‌లో 20 మంది పోలీస్ రిక్రూట్‌లను అపహరించిన సాయుధులు
- ఇది బలోచ్ వేర్పాటువాదుల పనేనని అనుమానం
- రాష్ట్రంలో బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాలపై తీవ్ర ఆరోపణలు
- పాక్ భద్రతా బలగాల ఆధీనంలో పలువురు టీచర్ల మృతి చెందినట్లు ఆరోపణలు- మిగతా 2 లో

రిలయన్స్‌తో

పోటీకి సై

- స్టార్‌లింక్ సిద్ధమంటూ మస్క్ ప్రకటన!రిలయన్స్ ప్రకటనపై 'ఎంతో అభినందిస్తున్నా' అంటూ మస్క్ స్పందన
- భారత్‌లో హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలకు సిద్ధమన్న స్టార్‌లింక్
- దేశంలో ప్రత్యేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- ఐదేళ్లుగా భారత నియంత్రణ సంస్థలతో కలిసి పనిచేస్తున్న సంస్థ
- స్టార్‌లింక్ సేవల ప్రారంభానికి మరికొన్ని ప్రభుత్వ అనుమతుల అవసరం

భారత్‌లో స్టార్‌లింక్ సేవలు- మిగతా 2 లో

రష్యా ఆంక్షల చట్టంపై ట్రంప్ అనూహ్య నిర్ణయం

భారత్‌కు భారీ ఊరట!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రష్యా, ఇరాన్‌లను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన కఠినమైన చట్టంలోని

- రష్యాపై కఠిన ఆంక్షల చట్టానికి ట్రంప్ మినహాయింపు
- భారత్, చైనా వంటి దేశాలకు తప్పిన పెను ముప్పు
- రష్యా ఇంధనాన్ని దిగుమతి చేసుకునే దేశాలపై ప్రభావం నివారణ
- జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి
- అమల్లోకి రావడానికి ఒక రోజు ముందు కీలక ఉత్తర్వులు

2లో

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

మొదటిపేజీ తరువాయి – తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. ఉత్తర తమిళనాడు, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 4.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. రేపు (అక్టోబర్ 18) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర

మొదటిపేజీ తరువాయి – రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండిపడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తాము అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ కరవు పరిస్థితులు, పంటల సాగుకు విరామం ప్రకటించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి–కావేరి అనుసంధానం పేరుతో తెలంగాణ నీటిని తరలించే ప్రతిపాదనలకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. గతంలో గోదావరి–బనకచర్ల, గోదావరి–నల్లమలసాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగలేదని, ఇప్పుడు గోదావరి–కావేరి అనుసంధానం పేరుతో కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీ నేతలు ఇలాంటి ప్రతిపాదనలు చేయలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే ఏపీ పాలకులు కొత్త ప్రతిపాదనలను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.

గురువు కోమటిరెడ్డి కోసం తలైనా ఇస్తా

మొదటిపేజీ తరువాయి – జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ గురువైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోసం తన తలనైనా నరుక్కుంటానని... కానీ పాలమూరు ప్రాంత నీటి హక్కుల విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీళ్ల కోసం అవసరమైతే గురువుతోనైనా యుద్ధం చేస్తానని, తన ప్రాంత ప్రయోజనాలే తనకు ముఖ్యమని తేల్చిచెప్పారు. జడ్చర్లలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలమూరు–రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల మధ్య నీటి కేటాయింపుల వివాదంపై ఆయన తన వైఖరిని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. ముందుగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా పాలమూరుకు నీరందించాకే, దిండికి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కేవలం 60 శాతమే పూర్తయ్యాయని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం జేఏసీ తలపెట్టిన జలదీక్షకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రాజెక్టు సాధన కోసం పాలమూరు ఎమ్మెల్యేలంతా ఐక్యంగా పోరాడతామని చెప్పారు. అదే సమయంలో, ప్రతి అంశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనవసరంగా లక్ష్యంగా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

రిలయన్స్‌తో పోటీకి సై

మొదటిపేజీ తరువాయి – ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ సంస్థ ప్రకటించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ పోటీపై చేసిన ప్రకటనకు స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. దీనిపై ఎలాన్ మస్క్ 'ఎంతో అభినందిస్తున్నా' అంటూ 'ఎక్స్'లో స్పందించారు. భారత మార్కెట్‌లో స్టార్‌లింక్ ప్రవేశంపై మస్క్, రిలయన్స్ మధ్య ఇటీవల మాటల యుద్ధం నడిచిన నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. స్టార్‌లింక్ భారత్‌లో ఐదేళ్లకు పైగా ప్రభుత్వ నియంత్రణ సంస్థలు, పరిశ్రమలు, టెలికాం ఆపరేటర్లతో కలిసి పనిచేస్తోందని తెలిపింది. భారత వినియోగదారులకు సురక్షితంగా సేవలు అందించేందుకు దేశంలోనే ప్రత్యేక వ్యవస్థలు, గేట్‌వేలు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. వీటికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని పేర్కొంది. భారత్‌కు హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది. శాటిలైట్ కమ్యూనికేషన్ల రంగంలో స్టార్‌లింక్ సహా అన్ని సంస్థల పోటీని స్వాగతిస్తున్నట్లు రిలయన్స్ శుక్రవారం ప్రకటించింది. భారతీయ సంస్థలైనా, విదేశీ కంపెనీలైనా దేశ చట్టాలు, విధానాలను పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. జియో శాటిలైట్ సేవలు కూడా అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపింది. ఈ పరిణామాలకు ముందు మస్క్.. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. భారత్‌లో గుత్తాధిపత్యాన్ని కొనసాగించాలని చూస్తున్నారంటూ ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. అంబానీని 'భారత్‌కు అసలైన అధిపతి' అంటూ వ్యంగ్యంగా సంబోధించారు. స్టార్‌లింక్‌ను భారత మార్కెట్‌లో పోటీ పడనిస్తారా? అని ప్రశ్నించారు. భారత్‌లో శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు అందించేందుకు స్టార్‌లింక్ లైసెన్స్ పొందినప్పటికీ, వాణిజ్యపరంగా సేవలు ప్రారంభించేందుకు భద్రతాపరమైన అనుమతులు సహా మరికొన్ని ప్రభుత్వ ఆమోదాలు రావాల్సి ఉంది.

యూపీలో యోగి హవా.. సర్వేలో స్పష్టమైన ఆధిక్యం.. విపక్షాలకు షాక్

మొదటిపేజీ తరువాయి – ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని అంచనా వేస్తూ 'న్యూస్18 యూపీ' నిర్వహించిన మెగా సర్వేలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు తిరుగులేని ఆధిక్యం లభించింది. తదుపరి ముఖ్యమంత్రిగా యోగినే ఉండాలని సర్వేలో పాల్గొన్న వారిలో 66.2 శాతం మంది అభిప్రాయపడగా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌కు కేవలం 24.4 శాతం మద్దతు మాత్రమే లభించింది. 'పీవాల్యూ అనలిటిక్స్'తో కలిసి 'న్యూస్18' ఈ సర్వే నిర్వహించింది. ఇందులో భాగంగా యూపీలోని 75 జిల్లాల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2, 2026 మధ్య 30,925 మంది అభిప్రాయాలను సేకరించారు. ఈ సర్వేలో బీఎస్పీ అధినేత్రి మాయావతికి 5 శాతం, చంద్రశేఖర్ ఆజాద్‌కు 1.8 శాతం మంది మద్దతు తెలిపారు. యోగి ప్రభుత్వ పనితీరుపై ఏకంగా 77.1 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. వీరిలో 52.8 శాతం చాలా సంతృప్తిగా, 24.3 శాతం కొంతమేర సంతృప్తిగా ఉన్నట్లు చెప్పారు. శాంతిభద్రతల విషయంలో 74 శాతం, మౌలిక సదుపాయాలపై 68.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, ఉపాధి కల్పన విషయంలో ప్రభుత్వ పనితీరు బలహీనంగా ఉందని సర్వే సూచించింది. అయినప్పటికీ, 58.3 శాతం మంది ఉపాధి విషయంలో సంతృప్తిగానే ఉన్నామని తెలిపారు. ఓటింగ్ విషయానికొస్తే, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి 66.6 శాతం మంది ఓటేస్తామని చెప్పగా, ఎస్పీ–కాంగ్రెస్ కూటమికి 26.4 శాతం మద్దతు పలికారు. రాష్ట్రంలో శాంతిభద్రతలే అత్యంత కీలకమైన ఎన్నికల అంశమని 33.4 శాతం మంది పేర్కొన్నారు. యోగికి కేవలం బీజేపీ మద్దతుదారులే కాకుండా, ఎస్పీ–కాంగ్రెస్ కూటమి మద్దతుదారుల్లో 11.7 శాతం మంది, బీఎస్పీ మద్దతుదారుల్లో 10.2 శాతం మంది కూడా తదుపరి సీఎంగా ఆయన వైపు మొగ్గు చూపడం విశేషం.

బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత: 20 మంది పోలీసుల కిడ్నాప్

మొదటిపేజీ తరువాయి – పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బలోచ్ వేర్పాటువాదులుగా అనుమానిస్తున్న కొందరు సాయుధులు, శిక్షణలో ఉన్న 20 మంది పోలీసు సిబ్బందిని అపహరించారు. శుక్రవారం సాయంత్రం మస్తుంగ్ జిల్లాలోని గోర్గినా ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కలాత్ రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ నుంచి సెలవుపై తమ స్వగ్రామాలకు వెళుతున్న పోలీస్ రిక్రూట్‌లు ప్రయాణిస్తున్న వ్యాన్‌ను సాయుధులు అడ్డగించి, వారిని కిడ్నాప్ చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పాకిస్థాన్ భద్రతా బలగాలు, అపహరణకు గురైన పోలీసుల ఆచూకీ కోసం భారీ గాలింపు చర్యలు చేపట్టాయి. మస్తుంగ్ జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశాయి. ఇదే క్రమంలో, టర్బత్ సమీపంలో కొన్ని సరుకు రవాణా ట్రక్కులకు కూడా బలోచ్ వేర్పాటువాదులు నిప్పుపెట్టినట్లు సమాచారం. ఈ ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోంది.

తెరపైకి కస్టడీ మరణాల ఆరోపణలు

ఈ దాడుల నేపథ్యంలో, బలూచిస్థాన్‌లో సుదీర్ఘ కాలంగా పాక్ భద్రతా దళాలపై వస్తున్న బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాల ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ఇటీవలే, పర్వేజ్ అనే పాఠశాల ఉపాధ్యాయుడి మృతదేహం పాస్నిలో లభ్యమైంది. అంతకు ఒకరోజు ముందు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే పాక్ భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకున్నాయని 'ది బలూచిస్థాన్ పోస్ట్' కథనం ప్రచురించింది. పర్వేజ్ అరెస్టు, మరణంపై పాక్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ఏడాది ఇలాంటి ఘటనలు పెరిగాయని మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆగస్టులో, పంజ్‌గూర్‌కు చెందిన హాతిమ్ బలోచ్ అనే మరో ఉపాధ్యాయుడిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించగా, కొన్ని వారాల తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది. అదేవిధంగా, గత ఏడాది అక్టోబర్‌లో పాక్ బలగాలు అదుపులోకి తీసుకున్న అయాజ్ బలోచ్ అనే ఉపాధ్యాయుడి మృతదేహం ఈ ఏడాది జనవరిలో లభించింది.

నివేదికలో సంచలన విషయాలు

'బలోచ్ యక్‌జెహతీ కమిటీ (బీవైసీ)' విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2026 జనవరి నుంచి జూన్ వరకు బలూచిస్థాన్‌లో 507 బలవంతపు అదృశ్యాలు నమోదయ్యాయి. వీరిలో 135 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు ఉండటం గమనార్హం. వీరిలో 32 మంది కస్టడీలోనే మరణించారని ఆ సంస్థ ఆరోపించింది. తాజాగా కిడ్నాప్ ఘటన జరిగిన మస్తుంగ్ జిల్లాలోనే అక్టోబర్ 9న ఓ ఇంటిపై డ్రోన్ దాడి జరగగా ఇద్దరు పౌరులు గాయపడ్డారు. జనవాసాలపై పాక్ సైన్యం డ్రోన్లు, ఫైటర్ జెట్లతో దాడులు చేస్తూ పౌరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తోందని బీవైసీ ఆరోపించింది. ఒకవైపు వేర్పాటువాదుల దాడులు, మరోవైపు భద్రతా దళాలపై వస్తున్న తీవ్ర ఆరోపణలతో బలూచిస్థాన్‌లో సామాన్య పౌరుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

ఘోర బస్సు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి – ఢిల్లీ–ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 17 మంది గాయపడ్డారు. రాజస్థాన్‌లోని కోటా సమీపంలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల సమాచారం ప్రకారం.. బస్సులో 27 మంది ప్రయాణిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి రాజస్థాన్‌లోని ఖాటూ శ్యామ్ ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. డ్రైవర్ నిద్ర మత్తు వల్లే బస్సు అదుపు తప్పింది. రక్షణ కంచెను ఢీకొట్టి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో మరణించిన ఎనిమిది మందిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన 17 మందిని కోటాలోని ఎంబీఎస్ ఆసుపత్రి, న్యూ మెడికల్ కాలేజీ ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఎవరి పరిస్థితీ విషమంగా లేదని అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం ఉదయం 8 గంటల సమయంలో అందినట్లు వెల్లడించారు. కోటా జిల్లా కలెక్టర్ పీయూష్ సమారియా, ఐజీ హరేంద్ర మహావర్ ఎంబీఎస్ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అందుబాటులో ఉన్న నాలుగు అంబులెన్సులనూ ప్రమాద స్థలానికి పంపించారు. క్షతగాత్రులను వీలైనంత త్వరగా ఆసుపత్రులకు తరలించేందుకు చర్యలు చేపట్టారు.

రష్యా ఆంక్షల చట్టంపై ట్రంప్ అనూహ్య నిర్ణయం

మొదటిపేజీ తరువాయి – పలు కీలక నిబంధనలకు మినహాయింపునిస్తూ శుక్రవారం రాత్రి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'లిండ్సే ఓ. గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026'గా పిలిచే ఈ చట్టం అమల్లోకి రావడానికి కేవలం ఒక రోజు ముందు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ చర్య ద్వారా రష్యా నుంచి భారీగా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్, చైనా వంటి దేశాలకు తక్షణమే భారీ ఊరట లభించినట్లయింది.

ఏమిటీ చట్టం? దాని ప్రభావం ఎంత?

సెప్టెంబర్ 18న ట్రంప్ సంతకం చేసిన ఈ చట్టం, రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే లక్ష్యంగా రూపొందించబడింది. ఈ చట్టంలోని నిబంధనలు అమల్లోకి వస్తే, రష్యా నుంచి అత్యధికంగా ముడి చమురు, సహజ వాయువును కొనుగోలు చేసే దేశాల నుంచి వచ్చే వస్తువులపై 100% వరకు టారిఫ్‌లు విధించే అధికారం అమెరికాకు లభిస్తుంది. అదేవిధంగా, రష్యా ఇంధన ఉత్పత్తులపై అధిక సుంకాలు, ఆంక్షల ఉల్లంఘనకు సహకరించే దేశాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలు కలుగుతుంది. ప్రపంచంలో రష్యా చమురుకు అతిపెద్ద కొనుగోలుదారులుగా ఉన్న భారత్, చైనాలపై ఈ చట్టం తీవ్ర ప్రభావం చూపిస్తుందని ముందునుంచే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. తాజా మినహాయింపుతో ఆ దేశాలపై పడాల్సిన ఆర్థిక భారం ప్రస్తుతానికి తప్పింది.

జాతీయ ప్రయోజనాల కోసమేనన్న ట్రంప్

అమెరికా జాతీయ ప్రయోజనాల దృష్ట్యానే ఈ మినహాయింపు నిర్ణయం తీసుకుంటున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు అవసరమైన నివేదికను, ధృవీకరణ పత్రాన్ని అమెరికా కాంగ్రెస్‌కు సమర్పించారు. ఈ ఉత్తర్వుల ద్వారా చట్టంలోని సెక్షన్ 112, 113 కింద విధించాల్సిన సుంకాలను, రష్యా ఇంధన కార్యకలాపాలతో సంబంధం ఉన్న విదేశీ సంస్థలు, వ్యక్తులపై విధించాల్సిన పలు ఆంక్షలను తక్షణమే నిలిపివేశారు. అయితే, ఈ మినహాయింపు కేవలం తాత్కాలికమేనని, భవిష్యత్తులో అవసరమైతే ఈ ఆంక్షలను పునరుద్ధరించే అధికారం అధ్యక్షుడికి ఉంటుందని స్పష్టమవుతోంది.

భారత్ వాదనకు బలం

ట్రంప్ నిర్ణయం భారత్‌కు వ్యూహాత్మకంగా పెద్ద ఊరట. తన ఇంధన భద్రత అవసరాల కోసం వివిధ దేశాల నుంచి ఇంధనాన్ని సేకరించడం తప్పనిసరి అని భారత్ మొదటి నుంచి అమెరికాతో జరిపిన చర్చల్లో బలంగా వాదిస్తూ వస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కేవలం తమ ఇంధన అవసరాలను తీర్చుకోవడానికేనని స్పష్టం చేసింది. ఇప్పుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం పరోక్షంగా భారత్ వాదనకు బలం చేకూర్చినట్లయింది. రష్యాతో అమెరికా చర్చలు జరుపుతున్న తరుణంలో, అలాగే ఉక్రెయిన్ నాయకత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ప్రస్తుతానికి ఈ మినహాయింపుతో భారత్, చైనాలు ఊపిరి పీల్చుకున్నప్పటికీ, అమెరికా భవిష్యత్ వైఖరిపైనే తదుపరి పరిణామాలు ఆధారపడి ఉంటాయి.

భూమాతకు జ్వరం!.. ప్రమాదకర స్థాయికి ఏడు కీలక సూచికలు

మొదటిపేజీ తరువాయి – నేతృత్వంలోని అంతర్జాతీయ నిపుణుల బృందం రూపొందించిన '2026 స్టేట్ ఆఫ్ ది క్లైమేట్ రిపోర్ట్' ఈ చేదు నిజాలను వెలుగులోకి తెచ్చింది. ప్రతిష్ఠాత్మక 'బయోసైన్స్' జర్నల్‌లో ఈ నివేదిక ప్రచురితమైంది. మానవ శరీరంలోని రక్తపోటు, నాడీ చలనం వంటి 16 ప్రాణాధారాలను పరీక్షించినట్లే, భూమి ఆరోగ్యానికి సంబంధించిన కీలక సూచికలను (వైటల్ సైన్స్) శాస్త్రవేత్తలు విశ్లేషించారు. వీటిలో ఏడు సూచికలు మునుపెన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరాయని, మిగిలినవి కూడా ప్రతికూల దిశలో పయనిస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది.

నివేదికలోని కీలక అంశాలు

2026 మే నాటికి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ (బూ2) స్థాయి 428 పార్ట్స్ పర్ మిలియన్ (జూజూఎ)కు చేరింది. ఇది పారిశ్రామిక విప్లవానికి ముందు నాటి స్థాయుల కంటే 50 శాతం అధికం కాగా, గత 20 లక్షల సంవత్సరాలలో ఇదే అత్యధికం. కార్బన్ డయాక్సైడ్ కంటే 28–36 రెట్లు ఎక్కువ వేడిని బంధించే మీథేన్ (జు4), 265–298 రెట్లు శక్తివంతమైన నైట్రస్ ఆక్సైడ్ (చీ2ూ) కూడా రికార్డు స్థాయిలకు చేరుకున్నాయి. ఇంధన సంబంధిత కార్బన్ ఉద్గారాలు తొలిసారిగా 41 గిగాటన్నులను దాటాయి.

వీటితో పాటు సముద్ర మట్టాలు, సముద్ర గర్భంలోని ఉష్ణోగ్రతలు, కరిగిపోతున్న గ్లేసియర్లు, గ్రీన్‌లాండ్ మంచు ఫలకం ద్రవ్యరాశి వంటివి కూడా ఆందోళనకర రీతిలో రికార్డులు సృష్టిస్తున్నాయి. సముద్రాలు అపూర్వమైన స్థాయిలో వేడిని గ్రహించడం వల్ల ఉపరితల జలాలు వేడెక్కి 'సూపర్ ఎల్ నినో' వంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులకు కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

భూతాపం రేటు కూడా వేగవంతమవుతోంది. 1970–2010 మధ్య దశాబ్దానికి 0.19ీ సెంటీగ్రేడ్‌గా ఉన్న పెరుగుదల, ఇటీవలి కాలంలో 0.36ీ సెంటీగ్రేడ్‌కు పెరిగింది. ఈ నేపథ్యంలో 2026 సంవత్సరం చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఆశాకిరణాలు.. హెచ్చరికలు

ఈ ఆందోళనకర పరిస్థితుల మధ్య కొన్ని ఆశాజనక పరిణామాలు కూడా ఉన్నాయి. బ్రెజిల్ అమెజాన్‌లో అటవీ నిర్మూలన వరుసగా నాలుగో ఏడాది తగ్గడం, సౌర, పవన విద్యుత్ వినియోగం 18 శాతం పెరగడం వంటివి సానుకూల అంశాలు. అయినప్పటికీ, 'యథాతథ వ్యాపార' ధోరణిని వీడి, తక్షణమే చర్యలు చేపట్టాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. "వేగవంతమైన అస్థిరత అనేది ఇక భవిష్యత్తు హెచ్చరిక కాదు, అది ప్రస్తుత నిర్ధారణ" అని నివేదిక సహ–రచయిత విలియం రిపుల్ వ్యాఖ్యానించారు. ఈ మార్పులు భూమిని కోలుకోలేని 'టిప్పింగ్ పాయింట్ల' వైపు నెడుతున్నాయని నివేదిక హెచ్చరించింది.

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తాం

మొదటిపేజీ తరువాయి – వీలైనంత త్వరగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ చెల్లింపుల కోసం అవసరమైతే విలువైన ఆర్టీసీ భూములను విక్రయించేందుకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యునైటెడ్ ఫ్రంట్ నేతలతో పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన ఆయన... రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న బకాయిల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) బకాయిలతో పాటు, ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పొన్నం ప్రభాకర్ వివరించారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించడానికి భూముల అమ్మకం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సుమారు 17,000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు రూ.980 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు గతంలో సంఘాలు వెల్లడించిన నేపథ్యంలో మంత్రి ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

ఎల్ నినో ఎఫెక్ట్: కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి – ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

నిలువుటద్దం
సోమవారం 19-10-2026

బీరంగూడలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

మారుమోగిన మహిళల ఆటపాటలు.. ప్రత్యేక ఆకర్షణగా సింగర్ మధుప్రియ

ఘనంగా నిర్వహించిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దంపతులు

అమీన్‌పూర్, అక్టోబర్ 18: నిలువుటద్దం: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీ సాయి స్కూల్ ఆవరణలో సద్దుల బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు ప్రముఖ సినీ, జానపద గాయని మధుప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె ఆలపించిన బతుకమ్మ, జానపద గీతాలతో కాలనీ ప్రాంగణం మార్మోగింది. మహిళలు, యువతులు, చిన్నారులు రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను ఆడబిడ్డలందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన పండుగలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక వేదికలపై తన గళంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సింగర్ మధుప్రియ ఇక్కడికి విచ్చేసి స్థానిక ఆడబిడ్డల్లో మరింత ఉత్సాహం నింపడం సంతోషకరమని తెలిపారు. స్థానిక కాలనీవాసుల ఐక్యతతో ఇంత పెద్ద ఎత్తున సంబరాలు విజయవంతం కావడం గర్వకారణమని ఆయన అన్నారు. అనంతరం గాయని మధుప్రియ మాట్లాడుతూ.. గతంలో వినాయక నిమజ్జన వేడుకలకు ఇక్కడికి వచ్చిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, మళ్లీ పవిత్రమైన సద్దుల బతుకమ్మ వేడుకలకు తనను ఆహ్వానించిన నందారం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై చూపుతున్న అభిమానం వెలకట్టలేనిదని, ఇంతటి ఆత్మీయ వాతావరణంలో ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ ఆడటం మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. తమ కాలనీలో ఇంత ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించినందుకు స్థానిక మహిళలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ వేడుకలను ఏర్పాటు చేసిన నందారం నరసింహ గౌడ్ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులపై గౌరమ్మ, దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మహిళలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీకగా 16 అడుగుల భారీ సద్దుల బతుకమ్మ!

వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు...... మహిళల ఆటపాటలతో మార్మోగిన కూకట్‌పల్లి.

ప్రకృతి పుష్పాలతో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పేర్పు -- వివేకానంద నగర్ నుంచి కూకట్‌పల్లి బతుకమ్మ వేదిక వరకు ఘనంగా ఊరేగింపు......

కూకట్‌పల్లి, నిలువుటద్దశీ ప్రతినిధి అక్టోబర్ 18: తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల పండుగ వైభవానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు, సంప్రదాయ ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా వడ్డేపల్లి యామిని రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రకృతి సిద్ధమైన గునుగు పూలతో పాటు వివిధ రకాల రంగురంగుల పుష్పాలను ఉపయోగించి, సహజ రంగుల సమ్మేళనంతో సుమారు 16 అడుగుల భారీ సద్దుల బతుకమ్మను అత్యంత ఆకర్షణీయంగా, సంప్రదాయబద్ధంగా పేర్చారు. పూలను అందంగా పేర్చి రూపొందించిన ఈ భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంప్రదాయాలపై మహిళలకు ఉన్న మమకారాన్ని, పూల పండుగ పట్ల వారికున్న భక్తిశ్రద్ధలను ఈ వేడుక చాటిచెప్పింది. ఆటపాటలతో సాగిన బతుకమ్మ శోభాయాత్ర బతుకమ్మను అందంగా అలంకరించిన అనంతరం వివేకానంద నగర్ నుంచి మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఊరేగింపును నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడుతూ ఉత్సాహంగా కూకట్‌పల్లి బతుకమ్మ వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి యామిని రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో పాటు స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆటల్లో పాల్గొని, సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ వేడుకల్లో ఉత్సాహంగా గడిపారు. మహిళలంతా ఒకచోట చేరి సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడటంతో ఆ ప్రాంతమంతా పండుగ శోభతో కళకళలాడింది. మహిళల సందడి, పూల పరిమళాలు, సంప్రదాయ గీతాలతో కూకట్‌పల్లి పరిసరాలు బతుకమ్మ సంబరాలకు వేదికగా మారాయి.

రంగధాముని చెరువు వద్ద భక్తిశ్రద్ధలతో నిమజ్జనం

బతుకమ్మ వేడుకల్లో భాగంగా అనంతరం రంగధాముని చెరువు వద్దకు చేరుకుని, సద్దుల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులు, స్థానిక మహిళలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజలు, నిమజ్జన కార్యక్రమంతో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా ముగిశాయి.

తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు వడ్డేపల్లి కుటుంబం భాగస్వామ్యం

తెలంగాణ పండుగలలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, మహిళలంతా ఒక్కచోట చేరి ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ఆత్మీయతకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు, స్థానిక మహిళలతో కలిసి వడ్డేపల్లి కుటుంబం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమకున్న అభిమానాన్ని చాటిచెప్పింది. భావితరాలకు తెలంగాణ పండుగల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సంప్రదాయాలను కొనసాగించాల్సిన ఆవశ్యకతను ఈ వేడుకలు మరోసారి గుర్తుచేశాయి. పూల సోయగాలు.. సంప్రదాయ పాటలు.. మహిళల సందడి.. భక్తిభావం నిండిన పూజలతో వడ్డేపల్లి వారి ఇంట సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నులపండువగా సాగాయి.

సంక్షేమ పథకాలతో భవన నిర్మాణ కార్మికులకు భరోసా జనసేన ఎల్లప్పుడూ అండగా ఉంటుంది!

300 మంది కార్మికులకు లేబర్, ఈ-శ్రమ్ కార్డుల పంపిణీ.. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్.........



కూకట్‌పల్లి, నిలువుటద్దం ప్రతినిధి: భవన నిర్మాణ రంగంలో అహర్నిశలు శ్రమిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాల ద్వారా భరోసా కల్పించడమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. శ్రామికుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురంలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది కార్మికులకు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ చేతుల మీదుగా లేబర్ కార్డులు, ఈ-శ్రమ్ కార్డులను పంపిణీ చేశారు. కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం

కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఆలయ ప్రాంగణంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రమజీవులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపడంతో పాటు అవసరమైన వైద్య సేవలను వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. కార్మికులకు సంక్షేమ ప్రయోజనాలతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.

శ్రామికుల సంక్షేమానికి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రాధాన్యం

ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భవన నిర్మాణ కార్మికులు, శ్రామిక వర్గాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. కార్మికులు సమాజ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ అనేక సందర్భాల్లో ఆర్థిక, ఆరోగ్యపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాంటి కార్మికులకు అండగా నిలవడం, వారికి అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం, వాటి ప్రయోజనాలు అందేలా సహకరించడం జనసేన పార్టీ లక్ష్యమని వివరించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తూ జనసేన పార్టీ ఎల్లప్పుడూ శ్రామికుల పక్షాన నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అర్హులైన కార్మికులు లేబర్ కార్డులు, ఈ-శ్రమ్ కార్డుల ద్వారా అందుబాటులో ఉన్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జనసేన నాయకుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు కొల్లా శంకర్‌తో పాటు ఏవీబీ పురం జనసైనికులు ప్రసాద్ రావు, సింహాద్రి, రాజు, పేరంబరావు, లక్ష్మణరావు, శివశంకర్, గోవింద్, దుర్యోధన, ధనుంజయ్, అనంతరావు, కృషి తదితరులు పాల్గొన్నారు. కార్మికులకు కార్డుల పంపిణీతో పాటు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమైంది. శ్రామికుల సంక్షేమానికి ఇటువంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే 'గూడెం' ఆధ్వర్యంలో పటాన్ చెరులో ఘనంగా పూల పండుగ

- సద్దుల బతుకమ్మ వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన మహిళలు
- జానపద గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో మార్మోగిన సాకి చెరువు కట్ట
- ప్రత్యేక ఆకర్షణగా రచ్చ రవి బృందం ప్రదర్శనలు
- విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు, పట్టు చీరల ప్రదానం

పటాన్ చెరు, అక్టోబర్ 18 (నిలువుటద్దం) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు పటాన్ చెరులో అంబరాన్నంటాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల అపురూప పండుగకు సాకి చెరువు కట్ట వేదికగా నిలిచింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పూల సోయగాలు, జానపద గీతాలు, మహిళల కోలాహలం మధ్య కన్నుల పండువగా సాగాయి. వేలాదిమంది మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకొని తరలిరావడంతో సాకి చెరువు కట్ట తెలంగాణ సంస్కృతి వైభవానికి నిలువుటద్దంగా మారింది. ప్రముఖ జానపద, సంగీత గాయకుల బృందాలు ఆలపించిన బతుకమ్మ పాటలకు మహిళలు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు.

జిన్నారం, గడ్డపోతారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కమిటీల ఏర్పాటు

- జిన్నారం అధ్యక్షులుగా ఎర్రవల్లి ప్రవీణ్, గడ్డపోతారం అధ్యక్షునిగా సమ్ము మహేందర్ నియామకం
- నూతన అధ్యక్షులు, కమిటీ సభ్యులను సన్మానించిన కాట శ్రీనివాస్ గౌడ్

రామచంద్రాపురం, అక్టోబర్ 18 (నిలువుటద్దం): పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన కమిటీలు ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీల అధ్యక్షులు, సభ్యులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. జిన్నారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎర్రవల్లి ప్రవీణ్, గడ్డపోతారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సమ్ము మహేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారిని అభినందించిన కాట శ్రీనివాస్ గౌడ్.. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. నూతన అధ్యక్షులు, కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం, అక్టోబర్ 18 నిలువుటద్దం ప్రతినిధి: అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం రామచంద్రాపురం డివిజన్‌లోని మల్లికార్జున నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని భారతీనగర్ డివిజన్ ఓల్డ్ ఎంఐజీ కాలనీలో ఠాకూర్ సింగ్ ఆధ్వర్యంలో, బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. దేవి నవరాత్రులు అమ్మవారి శక్తి, వైభవానికి ప్రతీకలని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరికీ శాంతి, సంతోషాలు కలగాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పరమేశ్ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, చిన్న, సురేందర్, సంపత్ గౌడ్, రాకేష్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా దుండిగల్ (కుత్బుల్లాపూర్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి



డా. కె. ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ రికార్డులు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. తనిఖీలో ఆన్‌లైన్ కార్యకలాపాలు, వీజు సేవలు, చీజణ కార్యక్రమాల అమలు, న్యూఎ వ్యాక్సినేషన్ మరియు ఇమ్యునైజేషన్ సేవలకు సంబంధించిన రికార్డులు పరిశీలించగా, సేవల నిర్వహణ ఆశించిన స్థాయిలో లేకపోవడంపై డీఎంహెచ్ఓ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అందించాల్సిన వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని డా. కె. ఆనంద్ స్పష్టం చేశారు. వైద్యాధికారి మరియు సిబ్బంది తమ పనితీరును తక్షణమే మెరుగుపరుచుకుని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సేవలను సమర్థవంతంగా అందించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం, సేవల్లో లోపాలు కొనసాగితే బాధ్యులపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

కొనుగోలుదారులకు భారీ రిలీఫ్ ఇచ్చిన పసిడి ధర..!
హైదరాబాద్‌లో తులం ఎంత పలుకుతుందంటే..?

పుత్తడి ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. మంగళవారం ధరలు తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రూ.800 తగ్గి పది గ్రాములకు రూ.98,500 పలుకుతున్నది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ సైతం ధ్రువీకరించింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.800 తగ్గడంతో తులానికి రూ.98వేలు పలుకుతుందని పేర్కొంది. అదే సమయంలో వెండి ధరలు సైతం భారీగానే పడిపోయాయి. రూ.1,370 తగ్గి.. కిలోకు రూ.99వేలు పలుకుతున్నది. వెండి సోమవారం కిలోకు రూ.లక్షపైగానే ట్రేడ్ అయ్యింది. యుఎస్, బ్రస్సెల్స్ మధ్య వాణిజ్య చర్చలు ధరలపై ప్రభావం చూపాయి. మరో వైపు ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 45.03 తగ్గి ఔన్సుకు 3,296.92 చేరాయి. అమెరికాతో వాణిజ్య చర్చలను వేగవంతం చేయాలని బ్రస్సెల్స్ ఒత్తిడి చేస్తుండడంతో విలువైన లోహానికి డిమాండ్ స్వల్పంగా తగ్గిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలు, ద్రవ్యోల్బణం ఆందోళనల మధ్య పెట్టుబడిదారులు యూఎస్ డ్యూరబుల్ గూడ్స్ ఆర్డర్ అండ్ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ డేటాపై దృష్టి సారించారని.. డేటాలోని గణాంకాలు ఆర్థిక దృక్పథం గురించి మరింత సమాచారం తెలుస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల పసిడి రూ.89,950 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.98,130 పలుకుతున్నది. కిలో వెండి రూ.1.11లక్షలుగా ఉన్నది. ఇక ప్లాటినం తులం ధర రూ.29,930 వద్ద కొనసాగుతున్నది.

వోల్వో కార్ల కంపెనీలో 3000 మంది ఉద్యోగుల తొలగింపు

స్వీడెన్‌కు చెందిన వోల్వో కార్ల కంపెనీ సుమారు మూడు వేల మంది ఉద్యోగులను తొలగించనున్నది. ఖర్చులను తగ్గించే ఉద్దేశంతో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. వాణిజ్య ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చిత వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొన్నది. స్వీడెన్‌లో ఉన్న సుమారు 1200 మంది వర్కర్లను తొలగించనున్నారు. ఇక ఆ దేశంలోనే పనిచేస్తున్న మరో వెయ్యి మంది కన్సల్టెంట్లను కూడా తొలగించేందుకు ఆ కంపెనీ నిర్ణయించింది.ఇక మిగితా జాబ్‌లన్నీ ఇతర దేశాల్లో ఊడనున్నాయి. ఎక్కువ శాతం ఆఫీసు పొజిషన్లలో ఉన్నవారిని తొలగిస్తారు. తాము ప్రకటించిన నిర్ణయాలు కష్టమైనవని, కానీ బలమైన నిర్మాణంచేపట్టేందుకు అవే కీలకమైన అడుగులు అని వోల్వో కార్ల కంపెనీ సీఈవో హకన్ సామ్యుల్సన్ తెలిపారు. ఆటోమోటివ్ పరిశ్రమ సవాళ్లను ఎదుర్కొంటున్నదని, నగదు రాకను పెంచాలని, అదే విధంగా ఖర్చులను తగ్గించాలన్నారు.

మాధవరం కాలనీలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ -- తెల్ల సదాలక్ష్మి......

కూకట్‌పల్లి నిలువుటద్దం అక్టోబర్ 18: కూకట్‌పల్లి: తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, పూల పండుగ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు మాధవరం కాలనీలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మున్నూరు కాపు సంక్షేమ సంఘం మహిళా నాయకురాలు తెల్ల సదాలక్ష్మి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెల్ల సదాలక్ష్మి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మహిళల ప్రత్యేకతను చాటిచెప్పే అరుదైన పండుగల్లో బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. ప్రకృతిని, పూలను పూజిస్తూ మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకే సొంతమని, తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గౌరీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లంతో తయారుచేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, చప్పట్లతో లయబద్ధంగా అడుగులు వేస్తూ కోలాహలంగా బతుకమ్మ ఆటలు ఆడారు. "చిత్తు చిత్తుల గుమ్మా.. శివుడి ముద్దుల గుమ్మా.. బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన..." అంటూ మహిళలు ఆలపించిన బతుకమ్మ పాటలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూల సొరగ్గం, పాటల సందడి, మహిళల ఆనందోత్సాహాలతో మాధవరం కాలనీ పండుగ శోభను సంతరించుకుంది. అనంతరం మహిళలు బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని కొలనులో నిమజ్జనం చేసి గౌరమ్మకు వీడ్కోలు పలికారు. ఈ వేడుకల్లో కులమతాలకు అతీతంగా కాలనీ మహిళలు, స్థానికులు పాల్గొని ఐక్యతను చాటుతూ సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యత, ప్రకృతి ప్రేమను చాటిచెప్పిన మాధవరం కాలనీ సద్దుల బతుకమ్మ వేడుకలు పండుగకు వచ్చిన వారిలో ఆనందాన్ని నింపాయి.

శ్రీ మాత యోగ అన్నపూర్ణేశ్వరి ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఎనిమిదవ రోజు శ్రీ దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన జగన్మాత.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులు......

కూకట్‌పల్లి, నిలువుటద్దం ప్రతినిధి శ్రీఅక్టోబర్ 18: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మాత యోగ అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎనిమిదవ రోజు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూజ్యశ్రీ జగన్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీ దుర్గాదేవి అలంకారంలో సర్వాంగసుందరంగా అలంకరించారు, భక్తులకు జగన్మాత దివ్యదర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, జగన్మాత ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకట్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు (రాజు), రంగా మోహన్‌తో పాటు దేశాల మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు. వీరంతా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని, భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరికి సుఖసంతోషాలు కలగాలి శ్రీ దుర్గాదేవి అనుగ్రహంతో ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతులు, శుభసంపదలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంపై జగన్మాత కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ప్రార్థించారు. దేశాల మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. జై మాతా అన్నపూర్ణేశ్వరి! జై జగన్మా! జై దుర్గామాత!

లక్ష రూపాయల్లో లక్షణమైన ఈవీ బైక్స్.. ది బెస్ట్ బైక్స్ ఇవే..!

ఏప్రిల్ 2025లో రిటైల్ గణాంకాల ఆధారంగా 58 శాతం వాటాతో ఈవీ మార్కెట్‌లో ద్విచక్ర వాహనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలతో సహా మొత్తం ఈవీ విభాగం సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం మొదటిసారిగా 1 మిలియన్ అమ్మకాలను సాధించింది. అలాగేసంవత్సరానికి 21 శాతం బలమైన వృద్ధిని చూపింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మార్కెట్లో ఆల్-ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. వీటిలో లక్ష రూపాయల లోపు అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లపై ఓ లుక్కేద్దాం.

రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1

రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1 మోటార్ బైక్ ధర రూ. 90,000గా ఉంటుంది. రివోల్ట్ మోటార్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉంది. ఈ కంపెనీ ఐదు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అందిస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ1, రివోల్ట్ ఆర్‌వీ1ం, రివోల్ట్ బ్లేజ్‌ఎక్స్, రివోల్ట్ ఆర్‌వీ400 బీఆర్‌జెడ్, రివోల్ట్ ఆర్‌వీ400. రివోల్ట్ మోటార్స్ లైనప్‌లో అత్యంత సరసమైన వాహనం అయిన రివోల్ట్ ఆర్‌వీ1 నిలుస్తుంది. ఈ బైక్ 2.2 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ సామర్థ్యంతో 2.8 కేడబ్ల్యూహెచ్ మోటారును కలిగి ఉంది. ఆర్‌వీ 12 గంటల 15 నిమిషాల్లో 0-80 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఓ సారి ఛార్జ్ చేస్తే 100 కి.మీ.లేజ్ ఇస్తుంది. ఈ కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, బ్యాటరీపై 5 సంవత్సరాలు లేదా 75,000 కి.మీ.ల వారంటీని అందిస్తోంది. అలాగే ఛార్జర్‌పై 2 సంవత్సరాల వారెంటీ అందిస్తుంది.

ఒబెన్ రోర్ ఈజెడ్

ఒబెన్ రోర్ ఈజెడ్ ఈవీ బైక్ ధర రూ. 90,000గా ఉంది. ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ 2.6 కేడబ్ల్యూహెచ్ 3.4 కేడబ్ల్యూహెచ్, 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్స్ వస్తుంది. 2.6 కేడబ్ల్యూహెచ్ మోడల్ ధర రూ. 90,000. ఈ బైక్ 52 (ఎన్ఎం టార్క్ తో 7.5 కేడబ్ల్యూహెచ్ (10 %పీఎస్%) అవుట్‌పుట్‌తో వస్తుంది. ఈబైక్ 95 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. కేవలం 3.3 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైకును ఓ సారి ఛార్జ్ చేస్తే 110 కి.మీ పరిధిని అందిస్తుంది. ఈ బైకును 2 గంటల్లో 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్కు 8 సంవత్సరాలు లేదా 80,000 కి.మీ క్లాస్-లీడింగ్ బ్యాటరీ వారంటీ ఉంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్

ఓలా రోడ్‌స్టర్ ఎక్స్

ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఈవీ బైక్ ధర రూ. 99,999గా ఉంది. ఈ బైక్ మూడు బ్యాటరీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. 2.5 కేడబ్ల్యూహెచ్, 3.5 కేడబ్ల్యూహెచ్, 4.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికల్లో ఈ బైకను కొనుగోలు చేయవచ్చు. 2.5 కేడబ్ల్యూహెచ్ వెర్షన్ ఓ సారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ అందిస్తుంది. అలాగే ఈ బైక్ 7 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని అందుకుంటుంది. ఛార్జింగ్ విషయానికి వస్తే ఈ బైక్ 6.2 గంటల్లో 0 %-% 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్ కేవలం 3.4 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ బైకను 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ బ్యాటరీ వారంటీని అందిస్తోంది.

ప్యూర్ ఈవీ ఎకో డ్రైఫ్ట్ జెడ్

ప్యూర్ ఈవీ ఎకో డ్రైఫ్ట్ జెడ్ ధర రూ. 99,999 నుంచి ప్రారంభం అవుతుంది. ఎకో డ్రైఫ్ట్ 3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో 3 కేడబ్ల్యూ (4 బీహెచ్‌పీ) గరిష్ట అవుట్‌పుట్, 2 కేడబ్ల్యూ (2.6 బీహెచ్‌పీ) అవుట్‌పుట్‌తో పని చేస్తుంది. ప్యూర్ ఈవీ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ గరిష్టంగా 80 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. ఈ బైక్ 5 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్లు, 10 సెకన్లలో 0 %-% 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్ 3 గంటల్లో 20 %-% 80 శాతం, 6 గంటల్లో 0 %-% 100 శాతం ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌లో మూడు రైడ్ మోడ్లు ఉంటాయి.

కొత్తగా ఉద్యోగం వచ్చిందా? ఆ పని వెంటనే చేయమంటున్న నిపుణులు

కొత్తగా ఉద్యోగం పొందిన వారు కచ్చితంగా ఆర్థిక ప్రణాళిక రచించుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీ కారణంగా ఫోన్‌లోనే పెట్టుబడి యాప్‌లతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు పెరుగుదల కారణంగా చాలా సులభంగా పెట్టుబడి రుణం తీసుకోవచ్చని చెబుతున్నారు. అయితే ఈ పెట్టుబడి అనేది బీమా పాలసీల్లో పెడితే మంచి లాభాలు ఉంటాయని సూచిస్తున్నారు. జీవిత బీమా లేదా ఆరోగ్య బీమా వంటి పథకాల్లో పెట్టుబడి మంచి నిర్ణయం అయిన సూచిస్తున్నారు. ఈ పెట్టుబడులు పన్ను నిర్వహణ విషయంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటున్నారు.

ముందుగానే ప్రారంభించడం

కెరీర్ తొలి సంవత్సరాలు పెట్టుబడులకు కీలకమైనవిగా ఉంటాయి. ఈ సమయంలోనే సరైన ఆర్థిక అలవాట్లను పెంపొందించుకుంటే జీవితాంతం ప్రయోజనాలను అందిస్తాయి. ఆకస్మిక వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగ నష్టం లేదా ప్రమాదాల వల్ల కలిగే ఆర్థిక ఇబ్బందుల నుంచి మంచి బీమా పథకం రక్షణ కల్పిస్తుంది. ఇంటిని కొనడం, వ్యాపారాన్ని ప్రారంభించడం లేదా ముందస్తు పదవీ విరమణ కోసం ప్రణాళిక వంటి ప్రధాన జీవిత లక్ష్యాలను సాధించడానికి పునాది వేస్తుంది. ముఖ్యంగా ప్రతి నెలా రూ.5,000 పెట్టుబడి పెట్టడం వల్ల పదవీ విరమణ సమయంలో 35 ఏళ్ల వ్యక్తి కంటే రెండింతలు ఎక్కువ సంపదను పొందవచ్చు.

రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం

భారతదేశంలో బీమాను తరచుగా తప్పుగా అర్థం చేసుకుంటారు. అందువల్ల బీమా విషయంలో ఎవరూ సరైన నిర్ణయం తీసుకోరు. అయితే బీమా పథకం అనేది ఆర్థిక రక్షణకు ముఖ్యమైన మార్గం. ముఖ్యంగా ప్రతి ఉద్యోగికి ఆరోగ్య బీమా చాలా కీలకం. కంపెనీ ఇచ్చే ఆరోగ్య బీమాపై మాత్రమే ఆధారపడకుండా వ్యక్తిగతంగా కూడా ఆరోగ్య బీమా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా చేస్తే ఉద్యోగ మార్పులతో సంబంధం లేకుండా నిరంతర కవరేజీని పొందవచ్చని పేర్కొంటున్నారు. అలాగే టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కూడా తీసుకోవాలని చెబుతున్నారు.

పెట్టుబడులను ప్లాన్ చేయడం

పెట్టుబడులు ఉన్నత లక్ష్యాలతో ఉద్దేశపూర్వకంగా చేస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. బీమా పథకాలు అంటే కేవలం పన్నులను ఆదా చేయడానికి మీరు వేసేవి కావు. ప్రతి యువకుడు ఆర్థిక లక్ష్యాలను మ్యాప్ చేయడం ద్వారా బీమా పాలసీలను ప్రారంభించాలని చెబుతున్నారు. అత్యవసర నిధిని నిర్మించడం వంటి స్వల్పకాలిక, వాహనం లేదా ఇల్లు కొనుగోలు చేయడం వంటి మధ్యకాలిక లేదా పదవీ విరమణ వంటి దీర్ఘకాలిక. లక్ష్యాలను నిర్వచించిన తర్వాత సరైన పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం చాలా సులభం అవుతుంది. బీమాతో పాటు పీపీఎఫ్, ఎన్‌పీఎస్, స్టాక్ మార్కెట్, యూలిప్ వంటి స్కీమ్స్ పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు.

అధిక రాబడి కోసం చూస్తున్నారా? పోస్టాఫీసులు అద్భుతమైన స్కీమ్స్!

పోస్టాఫీసులో రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. మంచి రాబడి పొందేందుకు, మీ డబ్బుకు ఎలాంటి రిస్క్ లేకుండా ఉండేందుకు పోస్టాఫీసులు అద్భుతమైన పథకాలు ఉన్నాయి. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే మంచి వడ్డీ రేటు వస్తుంది. అంతేకాదు పన్ను మినహాయింపు సదుపాయం కూడా ఉంటుంది.. పోస్టల్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకం కనీసం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. వడ్డీ రేటు సంవత్సరానికి 4 శాతం. ఇది బ్యాంకు ఖాతా లాగా పనిచేస్తుంది. అలాగే తక్కువ వడ్డీ రిస్క్‌తో సురక్షితమైన పొదుపు ఎంపిక. ఒక వ్యక్తికి ఒకసారి మాత్రమే ఖాతా తెరవడానికి అనుమతి ఉంది. మనం వరుసగా మూడు సంవత్సరాలు చెల్లించకపోతే, ఖాతా రద్దు అవుతుంది. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా మీరు మీ ఖాతాను కూడా పునరుద్ధరించవచ్చు.

పోస్టల్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకం కనీసం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. వడ్డీ రేటు సంవత్సరానికి 4 శాతం. ఇది బ్యాంకు ఖాతా లాగా పనిచేస్తుంది. అలాగే తక్కువ వడ్డీ రిస్క్‌తో సురక్షితమైన పొదుపు ఎంపిక. ఒక వ్యక్తికి ఒకసారి మాత్రమే ఖాతా తెరవడానికి అనుమతి ఉంది. మనం వరుసగా మూడు సంవత్సరాలు చెల్లించకపోతే, ఖాతా రద్దు అవుతుంది. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా మీరు మీ ఖాతాను కూడా పునరుద్ధరించవచ్చు.

1 / 6

రికరింగ్ డిపాజిట్ (%=%%): ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. కనీసం నెలకు రూ.100 చొప్పున 5 సంవత్సరాల పాటు చెల్లించాలి. మన ఆదాయం ఆధారంగా నెలవారీ ఎంత చెల్లించాలో నిర్ణయించుకోవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. నెలవారీ ఆదాయంపై ఆధారపడే మధ్యతరగతి కుటుంబాలకు అనువైన నెలవారీ పొదుపు పథకం ఇది. ఈ పథకంలో చేరిన 1 సంవత్సరం తర్వాత మీరు ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు పొందవచ్చు. ఈ పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేసి మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు. రికరింగ్ డిపాజిట్ (%=%%): ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. కనీసం నెలకు రూ.100 చొప్పున 5 సంవత్సరాల పాటు చెల్లించాలి. మన ఆదాయం ఆధారంగా నెలవారీ ఎంత చెల్లించాలో నిర్ణయించుకోవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. నెలవారీ ఆదాయంపై ఆధారపడే మధ్యతరగతి కుటుంబాలకు అనువైన నెలవారీ పొదుపు పథకం ఇది. ఈ పథకంలో చేరిన 1 సంవత్సరం తర్వాత మీరు ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు పొందవచ్చు. ఈ పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేసి మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు.

2 / 6

టైమ్ డిపాజిట్: ఈ పథకం కాలపరిమితిని బట్టి, సంవత్సరానికి 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తుంది. అలాగే, మీరు 5 సంవత్సరాల ప్రణాళికలో చేరితే సెక్షన్ 80%%% కింద మీకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం బ్యాంకులతో సమానంగా వడ్డీని అందిస్తుంది. 6 నెలల తర్వాత అవసరమైతే మీరు కొంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ దానిపై వడ్డీ వసూలు చేస్తారు.

టైమ్ డిపాజిట్: ఈ పథకం కాలపరిమితిని బట్టి, సంవత్సరానికి 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తుంది. అలాగే, మీరు 5 సంవత్సరాల ప్రణాళికలో చేరితే సెక్షన్ 80%%% కింద మీకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం బ్యాంకులతో సమానంగా వడ్డీని అందిస్తుంది. 6 నెలల తర్వాత అవసరమైతే మీరు కొంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ దానిపై వడ్డీ వసూలు చేస్తారు.

3 / 6

నెలవారీ ఆదాయ పథకం: మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి, స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశం. ఈ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని సంపాదిస్తుంది. రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలనుకునే వారు గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

నెలవారీ ఆదాయ పథకం: మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి, స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశం. ఈ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని సంపాదిస్తుంది. రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలనుకునే వారు గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

4 / 6

సుకన్య సమృద్ధి యోజన: తమ ఆడపిల్ల చదువు, వివాహం కోసం ప్రణాళిక వేసుకునే వ్యక్తులకు అనుకూలం ఈ పథకం తీసుకోవచ్చు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల కోసం తల్లి లేదా తండ్రి ఈ స్కీమ్‌ను ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతం. ఈ స్కీమ్‌లో మీరు రూ.250 నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కాల వ్యవధి 21 సంవత్సరాలు.

సుకన్య సమృద్ధి యోజన: తమ ఆడపిల్ల చదువు, వివాహం కోసం ప్రణాళిక వేసుకునే వ్యక్తులకు అనుకూలం ఈ పథకం తీసుకోవచ్చు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల కోసం తల్లి లేదా తండ్రి ఈ స్కీమ్‌ను ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతం. ఈ స్కీమ్‌లో మీరు రూ.250 నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కాల వ్యవధి 21 సంవత్సరాలు.

5 / 6

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్: దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఉత్తమ ఎంపిక. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. అవసరమైన సమయంలో నిర్దిష్ట మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి ఈ ప్లాన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకంలో కనీస మొత్తం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా రూ. 15 సంవత్సరాలకు 1.5 లక్షలు.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్: దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఉత్తమ ఎంపిక. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. అవసరమైన సమయంలో నిర్దిష్ట మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి ఈ ప్లాన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకంలో కనీస మొత్తం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా రూ. 15 సంవత్సరాలకు 1.5 లక్షలు.

Printed, Published and owned by Y. Ramadevi on behalf of NAGAPUBLICATIONS and printed of Koushik Printers, Vidya Nagar, Hyderabad
Published.... 3/5, MIG Flats, KPHB, Hyderabad 500072, Editor Y. Nagaraju, Ph. No. 9059548848 RNI:APTEL/2001/14027